# - డబుల్ షాక్ -

ఆలోచిస్తూ కూర్చున్నాడు కృష్ణ. అతని ఆలోచన ప్రేమ గూర్చి కాదు. పుస్తకాల గూర్చి కాదు. ఉద్యోగం గూర్చి కానేకాదు. మరి దేనికోసమంటే? పెళ్ళిగురించి. పెళ్ళి గురించి అంటే పెళ్ళి గురించీ కాదనుకోండి. పెళ్ళికూతురు గురించి. ఆమె గురించి అంత ఆలోచన ఎందుకబ్బా? అని అనుకుంటే పప్పులో కాలేశామే! పెళ్ళికూతురు గురించి కాకపోతే ఆమె తల్లి గురించి ఆలోచిస్తామా? (కట్నాల విషయము వదిలెయ్యండి).

అది సరే అసలు పాయింటు కొచ్చేద్దాము. పెళ్ళికూతురు కృష్ణ కంటే చిన్నపొడవులాగ కన్పించింది. దాంతో కించిత్ బాధపడి ఏదో సరిపెట్టుకుందామా? లేదా! ఇంకో అమ్మాయిని పెళ్ళిచేసుకుందామా? అని తీవ్రంగా ఆలోచించి మొదటి నిర్ణయమే చేసుకున్నాడు.

తర్వాత సమస్య. పెళ్ళికూతురు పద్మకు చదువులేదు. పెళ్ళికొడుకు కృష్ణ పి. యు. సి. వరకు చదివి ఓ ప్రింటింగ్ ప్రెస్ పెట్టుకొని బ్రతుకువెళ్ళదీస్తూ! కథలు, కవితలు వ్రాసి పత్రికలకు పంపుతుంటాడు. తనకొచ్చే భార్య బాగా చదువుకొని తనతోపాటు కవితలో కథలు, నవలలు వ్రాస్తూ, సాహిత్యచర్చలలు, పాల్గొంటే ఎంత బాగుంటుంది. ఇలా భవిష్యత్‌ను ఊహించిన కృష్ణకు పెళ్ళికూతురుకు చదువులేదని తెలిసి బాధపడి, తనే చదువు చెప్పి తనదారికి తీసుకువస్తే మంచిదా? లేదా ఈ అమ్మాయిని మానేస్తే మంచిదా? అని ఆలోచించి మొదటినిర్ణయమే తీసుకున్నాడు. అయినా చదువులేదు, సంస్కారములేదు, తనకొచ్చే ఇంకో అమ్మాయి బాగా చదువుకున్నా! తనని అర్థం చేసుకోపోతే? అమ్మో! అసలు నిజం చెప్పవలసివస్తే పద్మ పద్మంలాగ ఉంటుంది చదువులేదు కాని సరస్వతిదేవి తెలివితేటలున్నాయి! ఇంకేం. 'శుభస్య శీఘ్రం' అనుకున్నాడు కృష్ణ.

"ఒరే కృష్ణా మొన్న చూసొచ్చామే ఓ సంబంధము! ఆ సంబంధంవారు కభురుపెట్టారురా! మనసంబంధము వద్దని" చెప్పింది కృష్ణ అమ్మమ్మ గంగమ్మ.

షాక్ తిన్న కృష్ణ "ఎందుకని" అడిగాడు.

"నువ్వు కథలవి రాస్తావటకదా? అందులో పడి ఆపిల్లని నిర్లక్షం చేస్తావని."

'డబుల్ షాక్'

—రచన: శ్రీమతి శీశెట్టి పద్మజారామకృష్ణ




బపితావారి...

ప్రత్యేక తయారింపులు

, సీఫోర్, , చూస్త్రీ,
, రావ్ టూ, , సెలెక్ట్ ఒన్
, డట్ సెలెక్షన్.

ఇవే మా ప్రత్యేక తయారింపులైన
జెట్టీలు - బనియన్లు.

తయారించువారు :

Phone : 22909

**BAPITHA KNITTERS**

Lakshmi Nagar, Tirupur - 638 602.